
జెండా ఆవిష్కరణలో ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, పార్టీ శ్రేణులు


అలకూరపాడులో 300 అడుగుల జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ


కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాలలో భరతమాత వేషధారణలో చిన్నారులు

మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

- వేడుకగా గణతంత్ర దిన వేడుకలు
- జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు
- నందడి చేసిన చిన్నారులు, మూడు రంగుల జెండాతో ర్యాలీలు
- జెండా ఎగురవేసిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

కనిగిరిరూరల్/హనుమంతునిపాడు/పామూరు/పీసీపల్లి: మహనీయుల త్యాగాల వల్లే లభించిన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని వీధివీధినా ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంస్థలు మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగ ఆవశ్యకతను వివరించారు.

✎ మహనీయుల త్యాగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నారాయణ యాదవ్ మాట్లాడుతూ దేశంలో గణ తంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున జరుపుకుంటున్నట్లు వివరించారు. నేటి కూటమి సర్కారు పాలనలో ప్రజా సంక్షేమానికి తూట్లు పొడిచారన్నారు. సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, పెద్దిరెడ్డి ఒకేరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, పార్టీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, యక్కంటి శ్రీను, జీ బ్రొర్రారెడ్డి, నాయకులు ఆవుల భాస్కర్‌రెడ్డి, కటికల వెంకట రత్నం, జీ ఆదినారాయణరెడ్డి, పోలు జయరాంరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, మితికల గురవయ్య, డాక్టర్ ఎస్కే రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, సిద్దారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, చింతం శ్రీను, కౌన్సిలర్లు శ్రీరామ్ సతీష్, దేవకి రాజీవ్, దేవరాజ్, దాసరి మురళీ, పులి శ్రీను, స్వర్ణ ఏడుకొండలురెడ్డి, తడికమళ్ల వెంకటేశ్వర్లు, దరిశి సుబ్రహ్మణ్యం, తూము కృష్ణారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, పరిమి వెంకట్రావ్, నరసింహారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, జీ అనిల్, కస్తాల బాలయ్య, తమ్మినేని శంకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, గుంటక రమణారెడ్డి, నాగమణి, నాగూర్ బీ, సుస్మిత, భారతీ, దుర్గమ్మ, కనమర్లపుడి లక్ష్మీ, బీ చిరంజీవీ, మాదాలసుబ్బారావు, ఇసాక్, కేశవ, శ్రీకాంత్, పరచూరి రమేష్, సాంబిరెడ్డి, ముద్దా బాబు, సంగటి మహేంద్రారెడ్డి, శీలం సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు. తొలుత జాతీయ జెండాను దద్దాల ఆవిష్కరించారు. అనంతరం మహనీయులు జాతిపితా మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్, చంద్రశేఖర్ ఆజాద్, బాబురాజేంద్ర ప్రసాద్‌ల చిత్రపటాలకు నివాళులర్పించారు.

✎ హనుమంతునిపాడు మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాయం సావిత్రి, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ కిషోర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మాధవరావు, ఎమ్మార్సీలో ఎంఈవో పెద్దిరాజు, వివిధ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, డీటీ కె.కిషోరెడ్డి, ఎంపీడీఓ ఎం. రంగసుబ్బరాయుడు, కాంప్లెక్స్ చైర్మన్‌లు బొబ్బరాజు సుబ్బారావు, శ్రీనివారావు, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకటరెడ్డి, ఎంఈఓలు జి.పెద్దిరాజు, ఎస్ రమణయ్య, సర్పంచ్‌లు బ్రహ్మరెడ్డి, ఎంపీటీసీ తిరుపతరెడ్డి, పద్మావతి, పీడీలు, అరుణ్, షేక్ జిలానీ పాల్గొన్నారు.

✎ దేశ అభ్యున్నతి కోసం ప్రతిఒక్కరూ కృచేయాలని పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంపీడీఓ బి.సురేష్, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ బ్రహ్మయ్య, వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయి కిరణ్, కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, యారవ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏయంసీ మాజీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, మైనారిటీ సెల్ నాయకులు గయాజ్, ఎస్టీసెల్ నాయకులు శ్రీరాం శ్రీను, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గోవిందయ్య, మహబూబ్‌బాషా, ఈ హాజీ, తుపాకుల అంజి, ఇద్రి వినోద్, ఎంఏటీ నాయబ, శ్యామల మాల్యాద్రి, మితికెల బాలకృష్ణ, రసూల్‌ఖాన్, సూరిపోగు నారాయణ, నరసింహారావు పలువురు పాల్గొన్నారు.

✎ పీసీపల్లి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉషా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రభాకర్ శర్మ, పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటయ్య, అన్ని పాఠశాలలో హెచ్ఎంలు, సచివాలయాల్లో సర్పంచులు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

✎ సీఎస్‌పురం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పొన్నరుసు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయంలో రాధాకృష్ణమూర్తి, ఎంఈవో కార్యాలయంవద్ద ఎంఈఓలు జే.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, అయ్యలూరివారిపల్లెలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన, వెంకటరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతి, నారాయణరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు.

✎ కనిగిరిలో మున్సిపల్, ఏఎంసీ ఆఫీసుల్లో, ప్రభుత్వ ఆస్పత్రి, మోడల్ స్కూల్‌లో, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జాతీయ జండాను ఆవిష్కరించి చెట్లు నాటారు. డీఎస్పీ, సీఐ కార్యాలయాల్లో, కనిగిరి, హెచ్ఎం పోలీస్ స్టేషన్లలో డీఎస్పీ పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఆర్డీవో ఆఫీసులో ఆర్డీవో కేశ వర్ధన్‌రెడ్డి, ఫారెస్ట్ ఆఫీసులో సబ్ డీఎఫ్ఓ పి శ్రీనివాసరావు, రేంజర్ ఉమామహేశ్వరరెడ్డి, ఎంపీడీఓ, తహసీల్దార్, మున్సిపల్ ఆఫీసుల్లో జాతీయ జెండాలను తహసీల్దార్ ఏవీ రవిశంకర్, ఎంపీడీఓ హనుమంతరావు, మున్సిపల్ చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వివిధ శాఖల అధికారులు ఆవిష్కరించారు. సమీయతే ఉలమా ఆధ్వర్యంలో, ఒంగోలు బస్టాండ్ నందు జాతీయ జెండా మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేల్ జోసఫ్, మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షుడు రోషన్ సందానిలు ఆవిష్కరించారు. ముఫ్తీలు, మౌలానాలు, హాఫీజ్‌లు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

✎ వెలిగండ్ల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో ఎంపీపీ రామన మహాలక్ష్మమ్మ, తహసీల్దార్, సువర్ణ, ఎంఈఓలు దేవిరెడ్డి రామిరెడ్డి, దాసు ప్రసాద్, రామన తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్ తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెలిగండ్ల మండంలోని హుస్సేన్‌పురం, పెరుగుపల్లి సచివాలయాల్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి, సర్పంచ్ దద్దాల మంజు భార్గవి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు పంపిణీ, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బల్లవరం సర్పంచ్ చిలకల నారాయణరెడ్డి, తమ్మినేని శివ రామిరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, దద్దాల రాములు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.


పామూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ, నాయకులు


సింగరాయకొండలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి


జరుగుమల్లిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహశీల్దార్ జనార్దన్


సీతారాంపురంలో మువ్వన్నెల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


కొండపిలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామాంజనేయులు


అంకేపల్లిలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ తిరుపతమ్మ


జెండా ఆవిష్కరణలో సర్పంచ్ దద్దాల భార్గవి


జమీయతే ఉలేమా ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కణలో చైర్మన్ గఫార్

రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి..

సింగరాయకొండ/కొండపి/పొన్నలూరు/మర్రిపూడి/టంగుటూరు: ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కొండపి తహసీల్దార్ పీ మురళి అన్నారు. మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మురళి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండపిలోని స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ సోమశేఖర్, ఎస్సై ప్రేమ్‌కుమార్‌లు గణతంత్ర దినం సందర్భంగా జెండా ఎగురవేసి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామాంజనేయులు, ఎంఈవో రామారావు తదితర కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

✎ సింగరాయకొండలో వైఎస్సార్ సీపీ వైద్య విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ సృష్టికర్త బీ ఆర్ అంబేద్కర్ సేవలు కొనియాడి దేశ సార్వభౌమత్వానికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. గ్రామ సర్పంచ్ తాటిపర్తి వనజ పాల్గొన్నారు. చెన్నైకి చెందిన ఉల్లాస్ ట్రస్ట్ చైర్మన్ దింటకుర్తి బాలకృష్ణ విద్యార్థులకు రూ.1000 చొప్పున ఉపకార వేతనాలు అందించారు. తహశీల్దార్ కార్యాలయంలో టి రవి, ఎంపీడీవో జయమణి, సర్కిల్ కార్యాలయంలో సీఐ సీహెచ్ హజరత్తయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బీ మహేంద్ర జాతీయ జెండా ఎగురవేశారు.

✎ జరుగుమల్లి మండలంలో తహశీల్దార్ బీ జనార్దన్ జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. పోలీస్‌స్టేషన్ లో ఎస్సై బి మహేంద్ర, ఎంపీడీవో కార్యాలయం, ఎంఈవో కార్యాలయం, ఎస్సీ బాలికల వసతి గృహం, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయజెండా ఎగురవేశారు.

✎ పొన్నలూరు మండలంలోని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అనూక్ జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

✎ మర్రిపూడిలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, వ్యవసాయ, విద్యుత్ కార్యాలయాలతో పాటూ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ, పలు పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మండలంలోని అంకేపల్లి పంచాయతీ సర్పంచ్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు.

✎ టంగుటూరు తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, పొగాకు బోర్డు వేలం కేంద్రంలో ఏఎస్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో, పోలీసు స్టేషన్‌లో జెండా ఎగురవేశారు. తూర్పునాయుడుపాలెంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ తలపనేని రవి రూ. 1000 నగదు బహుమతులు అందించారు. ఆలకూరపాడు పాఠశాలలో 300 అడుగుల జాతీయ పతాకంతో గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.


పొన్నలూరులో జెండా వందనం చేస్తున్న ఎస్సై అనూక్


హెచ్ఎంపాడులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి


మోడల్ స్కూల్ లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే నరసింహారెడ్డి


వెలిగండ్లలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపీపీ రామన మహాలక్ష్మమ్మ, తహసీల్దార్, ఎంఈఓలు


పీసీపల్లిలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ ఉషా


అయ్యలూరివారిపల్లిలో గాంధీ, అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు

ఉత్తమ సేవకులకు పురస్కారాలు


విజయవాడలో అవార్డు అందుకుంటున్న ఏడీ డాక్టర్ సుధీర్‌బాబు


కలెక్టర్ , దామోదర్ చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు


సీఎంస్‌పురం సీసీ సుబ్రమణ్యం


డీఎల్‌డీఓ శ్రీనివాసులరెడ్డి


పామూరు ఎస్సై కిషోర్‌బాబు


పామూరు హోంగార్డ్ రమణయ్య


పామూరు ఏడీఈ క్రిష్టారెడ్డి

సింగరాయకొండ: విధి నిర్వహణలో విశేషసేవలందించిన ఎస్సై బీ మహేంద్ర ఉత్తమ పోలీసుగా అవార్డు దక్కించుకున్నారు. కలెక్టర్, ఎస్పీచేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా స్టేషన్ సిబ్బంది ఎస్సైకు అభినందనలు తెలిపారు.

ఉత్తమ అంగన్‌వాడీ పోలమ్మ..

పొన్నలూరు: మండలంలోని చెన్నిపాడు గ్రామానికి చెందిన గుత్తి పోలమ్మ జిల్లా ఉత్తమ అంగన్‌వాడీ కార్యకర్తగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా పోలమ్మకు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, అంగన్‌వాడీలు అభినందనలు తెలియజేశారు.

కొండపి: స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కోటేశ్వరరావు ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు.

టంగుటూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవకులు పురస్కారాలు అందుకున్నారు. విజయవాడ పశుసంవర్ధకశాఖ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ దామోదరనాయుడు, ఏడీ వెంకట్రావు చేతుల మీదగా టంగుటూరు పశుసంవర్ధక శాఖ ఏడీగా డాక్టర్ కసుకుర్తి సుధీర్‌బాబు ఉత్తమ ఏడీ అవార్డుగా అందుకున్నారు. అలాగే ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అవార్డుల ఉత్సవంలో జిల్లా కలెక్టర్ అన్సారియా చేతుల మీదగా సుధీర్‌బాబు అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ఉత్తమ ఎస్సైగా టీ కిషోర్‌బాబు..

సీఎస్‌పురం (పామూరు): తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కే.పద్మనాభం, వెలుగు సీసీ సుబ్రమణ్యంలు వారి వృత్తిలో విశిష్ట సేవలు అందించగా వారికి కలెక్టర్, ఎస్పీలు ప్రశంస పత్రాలు అందజేశారు.

పామూరు: రిపబ్లిక్‌డే సందర్భంగా ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్, జిల్లా అధికారులు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఉత్తమ ఎస్సైగా పామూరు ఎస్సై టి.కిషోర్‌బాబు, ఉత్తమ ఏడీఈ పి.వి.క్రిష్టారెడ్డి, ఉత్తమ హోంగార్డుగా రమణయ్య, ఉత్తమ వీఓఏగా సువర్ణ, ఉత్తమ లైన్‌మెన్‌గా షేక్ కాలేషాలు విశేష సేవలు అందించి ప్రశంస పత్రాలు పొందగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

కనిగిరి అధికారులుకు ప్రశంస పత్రాలు..

కనిగిరిరూరల్: విధి నిర్వాహణలో ప్రతిభ చాటిన అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఏపీ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కేంద్ర కార్యాలయం (మంగళగిరి)లో గణతంత్ర దినోత్సం పురస్కరించుకుని ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా కనిగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆర్ విజయభాస్కర్ రావు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అలాగే కనిగిరి డివిజన్ డీఎల్‌డీఓ శ్రీనివాసులరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ డివిజన్ అధికారి ఎస్కే జబ్బార్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా పలువురు వారికి అభినందనలు తెలిపారు.


కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం


ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న జబ్బార్


పీడీ రవికుమార్ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న వీఓఏ సువర్ణ


ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న సీఐ ఆర్ విజయభాస్కర్


కలెక్టర్ చేతుల మీదగా అవార్డు, ప్రశంస పత్రం అందుకుంటున్న కార్యకర్త పోలమ్మ


విద్యుత్ ఎస్ఈ నుంచి ప్రశంస పత్రం అందుకుంటున్న లైన్‌మెన్ కాలేషా

వైభవంగా గోపూజ, మహానివేదన

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మహానివేదన, గోపూజ కార్యక్రమం అర్చకులు మంకాల శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ఆదివారం వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీనారాయణస్వామి వారి మూల విగ్రహమూర్తికి, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తివారి ఉత్సవమూర్తులకు పూజలు, గోపూజ నిర్వహించారు.